# అహోరమైన కేసు

"గురో!"

"ఏంటి భద్రం?"

"మనం పుస్తకం వొదిలి నెలయింది, గురో. ఆ పుస్తకాలు కొనే ఆయన తక్కెడ బుజానవేసుకుని మూడుసార్లు తిరిగి పోయాడు. కొత్త పుస్తకం వచ్చిందా అని అడుగుతా!"

నేను పెద్దగా హూర్పు విడిచి, "బుర్ర పనిచెయ్యడం లేదు, భద్రం. ఒక్క కేసు – ఒక్క మంచి కేసు – వస్తే లక్ష పుస్తకాలకెత్తుగాదూ?" అన్నాను.

నిన్న గవరయ్యమావ కనబడి, అల్లుడు సయిన్సు డిటెక్సన్ దించాడా లేదా, అని అడిగాడు. దాని వైనం ఇంకా మాకు అంతు జిక్కలేదు మావా, అన్నా. మరి ఈ పూట వస్తానన్నాడు.

"ఏమమ్మా, నేను నిన్ను ఆలింగనం చేసుకొన్నానా?"

"చేసుకోలేదూ మరి, ఎందుకండి ఇప్పుడు అబద్ధం ఆడతారు."

"రెండు చేతులతో కౌగలించుకొన్నానా?"

ఈ మాట విని లూసీనవ్వి – "అదేమిటి అల్లా అడుగుతారు. రెండు చేతులతోనూ కౌగలించుకోక, ఒక చేత్తో కౌగలించుకొంటారుటండీ" అని ఆమె పక పక నవ్వింది.

"అయితే ఆయన నీ మీదికి అల్లాగ వచ్చినప్పుడు నీవు నిలబడే ఉన్నావుటమ్మా, పారిపోవడానికి ప్రయత్నం చేయలేదూ" అని అడిగాడు హోటల్ మేనేజరు.

"చేయకపోవడమేం, పరుగెత్తాను. కాని అయినా నన్ను వదిలితేనా. వెంటబడి నేను ఎటువెళ్ళితే అటు నాతో పరుగెత్తి, చివరకు రెండు చేతులతోనూ గట్టిగా నొక్కి పట్టుకుంటే ఆడపిల్లను నేను ఏమీ చేయలేకపోయినాను" అని చెప్పి లూసి కళ్ళనీళ్ళు పెట్టుకొన్నది.

అంతా ఆమె మాటలే నమ్మి "రామచంద్రరావుగారూ మీ మాటలు ఎవరూ నమ్మరు. ఆమె అడిగినట్లు 500 డాలర్లు ఇచ్చి, ఈ చిక్కులో నుంచి బైటపడండీ. ఎందుకొచ్చిన అప్రతిష్ఠ!" అన్నారు.

రామచంద్రరావుగారు ఆ అమ్మాయివంక అసహ్యంగా చూచి, "ఈ పిల్లకథ బాగా

కట్టుకొచ్చింది. కాని అదంతా అబద్ధమని మీకు ఈ క్షణంలో నిరూపిస్తాను. నేను వంటి నిండా దుప్పటి కప్పుకొని ఉండడం మీరు గమనించారా – ఎందుకు ఇల్లాగ కప్పుకొన్నానో మీరు ఊహించారా?" అని అడిగాడు. "బహుశ చలికి అల్లాగ కప్పుకొని ఉంటారు" అన్నారు అక్కడి వాళ్ళు.

రామచంద్రరావు దుప్పటి తీసేసి – "చూడండి – మీకే తెలుస్తుంది ఆమె చెప్పింది అబద్ధమని!" అన్నాడు.

అక్కడ ఉన్న వాళ్ళంతా ఆశ్చర్యపోయారు. ఆయనకు ఒక కాలు లేదు.

"చూశారా, నాకు కాలు ఒకటి లేదు – నేను ఆమె వెంటపడి పరుగెత్తడం, అబద్ధమని ఇప్పుడైనా నమ్ముతారా?" అన్నాడు.

అందరూ తెల్లపోయినారు. "ఇంతేకాదు, నాకు ఓ చెయ్యి పక్షవాతం వచ్చిపడిపోయింది. ఆమెకు కౌగలించుకొనడం నాకు సాధ్యమైన పనికాదు."

లూసీ తెల్లముఖం వేసి, "రామచంద్రరావుగారూ మీరు జమీందారులని తెలిసిన తరువాత ఆశపడి, ఈ కథ కల్పించాను. నాకు అదృషఅటం కలిసిరాలేదు. నన్ను క్షమించండి. నాకు మీరు న్యాయంగా ఇయ్యవలసిన ఒక డాలరుకూడా వదులుకొంటాను. నన్ను క్షమించి వదిలేయండి" అని ఆ పిల్ల ప్రాధేయపడ్డది.

"ఏమమ్మా నీవు అన్యాయానికి తలపెట్టావు. – అందుకని నిన్ను చూస్తే అసహ్యం వేస్తున్నది. అంతేకాని నాకు నీ మమీద కోపం లేదు. నీకు 500 డాలర్లు ఇస్తాను తీసుకుపో – కావాలిగదా," అన్నాడు.

"సరే రానీ. ఆ సయించు గొడవ హంతు తేల్చుదాం" అంటుండగానే తలుపెవరో తోసినట్టయింది. అన్ని అంగులూ, చెవులకి రింగులూ ఉన్న ఒక ఆడకూతురు గుమ్మంలో నిలబడి, "మీకు హభ్యంతరం లేకపోతే–" అన్నది.

నేను చాపమీద నాపక్కన చోటుచూపిస్తూ, "హబ్యంతరం లేకపోతే–" అన్నా. నా పక్కనొచ్చి కూచున్నది.

"పెద్ద కేసు తెచ్చాను. ఇది మీరే పరిశోధించాలి" అన్నది.

"హత్తెరీ? కేసే! ఏదీ?" అన్నాను హుళిక్కిపడి.

"నేను చాకలిపేట గొందిలో ఒక మార్వాడీవద్ద ఉంటున్నాను. మీరు అన్నీ ఇట్టే తెలుసుకునే డిటెక్టివుగనక దాచకుండా చెప్పేస్తాను. నన్ను మార్వాడీ ఉంచుకున్నాడు. నేను పతివ్రతను."

"అబ్బా, పెద్దకేసే" అన్నా.

"ఇంకా ఉంది. మా మార్వాడీ ఈ మధ్య కొన్ని వజ్రాలు కొని వాటిని కాగితంలో

చుట్టి అమ్మకానికి పెట్టాడు. కొందరు కొనటానికి వచ్చారు. కాగితం విప్పకుండా కొంటేనే అమ్ముతానన్నాడు మార్వాడీ. మార్వాడీ నమ్మకం మీద ఒకరిద్దరు కొని చచ్చారు. ఆ దెబ్బతో మార్వాడీమీద లోకానికి నమ్మకం పోయింది."

"చచ్చినవాళ్ళు మార్వాడీ మీద కేసు పెట్టారా! డిటెక్టివులను పిలిపించారా?"

"చచ్చినవాళ్ళేం కేసుపెడతారూ? అదీగాక వాళ్ళకెవరూ ఉండి ఉండదు. చెట్లకింది పడుకునే బిచ్చగాళ్ళయి ఉంటారు. తరవాత మా మార్వాడీ ఏం చేశాడంటే మిగిలిన వజ్రాల పొట్లాలన్నీ తీసుకుపోయి చెత్తగుంటలో వేసేశాడు."

"మంచి యెరువవుతుంది."

"వేలకువేలు ఖరీదు చేసే వజ్రాలు ఎరువైతే ఈ రింగులు పెట్టుకు తిరుగుతున్న నా ప్రాణం ఎంత ఉసూరుమంటుందో ఆలోచించండి."

"పోనీ వాటిని ఏరుకుంటే?"

"చచ్చిపోతే?"

"మార్వాడీ వాటిని చేత్తో ముట్టుకోలేదా?"

"ముట్టుకున్నాడు. పొట్లం విప్పలేదు. విప్పితేనే చస్తారు."

"అయితే తీసుకొచ్చి ఇనప్పెట్టెలో పెట్టేసుకుంటేసరి. అందులో ఏపాములూ, పురుగులూ ఉన్నా కొద్ది రోజుల్లో చస్తయి. అసలిదంతా ఏమిటని మీ మార్వాడీని అడగరాదూ?"

"మాకు మాటల్లేవు. కేయాస్‌గారూ, మీరే దాన్ని పరిశోధించాలి"

"చెత్తగుంటనా? హబ్యాంతర వేవిటి? ఏం, భద్రం."

"లడీ గురో."

"అయితే నా టాక్సీలో ఎక్కండి."

"వద్దు వద్దు. దారిలో బోలెడన్ని క్లూలు ఏరుకోవాలి."

పతివ్రత వెళ్ళిపోయింది.

నేనూ, నా చొక్కా పట్టుకుని భద్రం చాకలిపేటకు బయలుదేరాం కాళ్ళీడ్చుకుంటూ. కొంతదూరం పోయేసరికి మా కాళ్ళకు ఒక తీగ అడ్డం తగిలింది.

"ఇది ఏం తీగె అయుంటుంది భద్రం?" అన్నాను.

"యెదకబోయిన తీగె, సందేహవేటి గురో?" అన్నాడు భద్రం.

"అయితే ఎవరన్నా క్లూలు మాట్లాడుకుంటారేమో విను" అన్నాను.

అంటుండగానే మాకు మాటలు వినపడ్డయి. "ఒరే చాలకపేట గొందిలో.. చెత్తగుంట.. వజ్రాల పొట్లాలు... ఎత్తుకొచ్చి ఇయ్యాలి... ఈనాం."

"ఈనాం కొట్టేద్దావేటి గురో?"

"ఈ కేసులో నాకు ఒక్క నయాపైసాకూడా వద్దు. దొరక్క దొరక్క కేసు దొరికితే నువు ఈనాం అంటావేవిటి?" అని భద్రాన్ని మందలించాను.

మాకు క్లూ లిచ్చినవాళ్లు టాక్సీలో బయలుదేరారు. నేను టాక్సీ వెనక పరిగెత్తాను. నా వెనక భద్రం పరిగెత్తాడు.

టాక్సీలో గొందిలో ఆగింది. మేం చెట్టుకింద ఆగాం. టాక్సీలో మనుషులు చెత్తగుంటలోకి దిగి పొట్లాలు తీసుకుని పైకివచ్చి మళ్ళీ టాక్సీలో బయలుదేరారు. మళ్ళీ మేం వెంటపరిగెత్తాం.

టాక్సీలో ఉన్న మనుషులు తలా ఒక పొట్లం తీసుకోవడం నాకు కొంచెం కనబడింది. డ్రైవరు కూడా స్టీరింగు పళ్ళతో పట్టుకుని తన పొట్లం విప్పటం సగం కనపడింది. వాళ్ళందరూ పొట్లంవిప్పి ధామ్మని చచ్చిపోటం, పాతికా, పరకా కనపడింది.

టాక్సీ ఆగిపోయింది. మేం శవాన్ని అక్కడే ఉంచి విప్పని పొట్లాలనుంచి పడిన వజ్రాలను తీసుకుందామన్నాడు కద్రం. నేను గట్టిగా కోప్పడ్డాను. "మనం డబ్బుకోసం ఈకేసు పట్టామంటే ఆ పతివ్రత ఏమనుకుంటుంది?" అన్నాను.

మార్వాడీ ఇంటికి వెళ్ళాం. మార్వాడీ ఉన్నాడు. పతివ్రతా ఉన్నది, "నీ వజ్రాలు! ఏవిస్తావు?" అన్నాను.

"చెత్తగుంటలో పారేసినవి. నయాపయిసా ఇవ్వను" అన్నాడు మార్వాడీ.

"ఒకటి విప్పిచూడు. నకిలీవనుకున్నావు నిజమైనవి" అన్నాను.

మార్వాడీ ఆత్రంగా ఒక పొట్లం విప్పాడు. ఒక్క మెరుపు అంతే! మార్వాడీ పైసలా!

"ఆ మెరుపేంటి గురూ?"

"అసలు మిష్టరీ అదే భద్రం!" అన్నాను.

"నీకింకా తెలీదా అల్లుడా! అదొక యిదమైన పాము. ఒక మడిసిని కరిసిందంటే దాని యిసంతో మడిసి సస్తాడు. మడిసి యిసానికి అది చసద్ది!"

హాశ్చర్యం! హత్యాశ్చరం! పతివ్రత ఉండవలసినచోట గవరయ్య మావ కనిపించాడు.

"ఇదంతా ఏంటి, గవరయమావా?" అన్నాను.

"జలమలో ఎన్నడూ కేసు కేసు అతనని పెమాణం చేస్తేగాని నీకు చెప్పేది లేదల్లుడా! నిచ్చేపంగా పుస్తకాలు సద్దుకోక నీ కెందుకంట ఈ ఆరాటం?" అన్నాడు గవరయ మావ.

అందరమూ ఇంటికి బయలుదేరాం. గవరయమావ కుంటుతూ, "ఆ డిటెక్టివాయిన్ని తన్నటంలో మోకాలు కాస్త జమికింది... నేను నీకు సవిన్సు పయినవంతా చెబితివి గదా. అంతు జిక్కలేదన్నావుటేవిటీ?" అన్నాడు.

"నాకు ముందు నీ మిష్టరీ ఏవిటో చెప్పు మావా!" అన్నాను.

"ఇదే మరి సవిన్సంటే. అన్నానని కోపంవొద్దు అల్లుడా. నువు డిటెక్టివగా పనికేరావు. ఇది కేసా? వజ్రాలు కాగితంలో చుట్టి అమ్మటవేంటి? కొనే నా కొడుకులు సూడకుండా కొనడవేంది? ఆ మార్వాజీ ఎవర్ని సంపటానికి పొట్టాల్లో పావుల్ని పెట్టినట్టు? నిచ్చేపవంటి కుర్రాడివి వురుద్దిలోకి వస్తావుగందా అనుకుంటే ఈ దిక్కుమాలిన కేసుల్తో వున్న మతి కూడా కాలీచేసేసుకుంటుంటివే!"

"కేసు దొరికిన సంతోషంలో ఏహేవీ తట్టలేదు మావా. నీ మిష్టరీ చెప్పవేం?"

"అంతా సవిన్సనుకో!! నేనే ఆ పతివ్రతని. దారిలో నీకు యినపడ్డ మాటలు కూడా నావే."

"అంతగా ఎట్టా మారావబ్బా! అవుడు కూడా కనిపియలేదే!" అన్నాను హాశ్చర్యంగా.

"ఇదిగో సూడో! ఎగుజుకిరణాలు యిన్నావా? యిన్లా? అది మడిసి మీద యేశా వంటే అస్తిపంజరవైపోతాడు. ఎమికెలు తప్ప ఇంకేవీ ఉండవ్! ఓయ్! దానిమీద జడ్డు కిరణా లేశావనుకో. ఆ అస్తిపంజెరంతో నీ యిష్టవొచ్చిన మడిసిని తయారు చేసుకోవచ్చు. సూడో, మొదట ఎగుజు కిరణాలు మీద పోసేసుకుని అస్తిపంజరవై పోయా!"

"హస్తిపంజరమే! హబ్బా!" అన్నాను.

"సూడో, ఆమైన మీద కొన్ని జడ్డు కిరణాలూ, ఎష్టా కిరణాలూ సష్టా కిరణాలూ యేసుకునున్నా, పతివ్రతగా మారిపోయానన్నమాట!"

"వొండ్రుఫుల్! వొండ్రుఫుల్! భద్రం! సయించు! సయించు" అన్నాను.

"గనకా.. అల్లుడా, సయించు మాత్య వేందనుకున్నావ్! రాయి. మంచి సవిన్సు పుస్తకాలు రాసి గుద్దించు. మంచి రేటియ్యవయ్యావ్ అని ఆ కాటా ఆయనతో నే జెబుతాలే!"

గవరయ్యమావ మమ్మల్ని ఇంటిముందు వదలి కుంటుకుంటూ వెళ్ళిపోయాడు.

ఆలోచిస్తున్నాను.

హెష్టా కిరణాలు! సష్టా కిరణాలు! సయించు! తప్పదియ్యా సయించు....

***ముద్రణ: కొడవటిగంటి కుటుంబరావు కథల సంపుటి, 1957***

***జయా పబ్లికేషన్స్, విజయవాడ***